క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కేతేపల్లి : మండలంలోని చెర్కుపల్లిలో గల కేజీబీవీ బాలికల గురుకుల పాఠశాల, వసతిగృహాలలో ఖాళీగా ఉన్న వెట్ స్వీపర్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఎస్ఓ ఎం .వసంత శుక్రవారం తెలిపారు. వెట్ స్వీపర్ పోస్టుకు పదోతరగతి ఉత్తీర్ణులై 18నుంచి 45ఏళ్లలోపు వయసు, అసిస్టెంట్ కుక్ పోస్టుకు ఏడోతరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 45ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 23తేదీలోగా సంబంధిత పత్రాలు జత చేసి దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలని సూచించారు.

ఎంపీడీఓగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ



నకిరేకల్ : మండల ఎంపీడీఓగా వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల ఎంపీడీఓగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు నకిరేకల్‌కు వచ్చారు.

ఫ్రీజర్ అందజేత



ఫ్రీజర్‌ను అందజేస్తున్న తండు సైదులుగౌడ్

తిప్పర్తి : తిప్పర్తి గ్రామపంచాయతీకి తండు నర్సన్న యువసేన సేవా సంఘం ఆధ్వర్యంలో రూ.లక్ష విలువగల ఫ్రీజర్‌ను బహూకరించారు. ఈ ఫ్రీజర్ శుక్రవారం మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ప్రజలు ఫ్రీజర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నర్సన్న యువసేన సేవా సంఘం చైర్మన్ నర్సింహగౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షుడు బైరగోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జె.బాలయ్య, జీవన్‌రెడ్డి, కోశాధికారి దోర్నాల నగేశ్, గుండు రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల సభ్యత్వ క్యాంపెయిన్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్రా రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.ఆదినారాయణ, కోశాధికారి వై.నరేష్, విజయ్‌పాల్, ధర్మయ్య, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

ఐడీకార్డులు, బెల్టులు అందజేత

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని అక్కలాయిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు లయన్స్‌క్లబ్ డైమండ్ ఆధ్వర్యంలో ఐడీకార్డులు, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం ఎడ్ల గీత మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కుస్‌రెడ్డి మల్లారెడ్డి, ఊరుకొండ ప్రభాకర్‌రెడ్డి, ఎదుళ్ల అంజిరెడ్డి, మైల అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని పామనగుండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఐడీకార్డులు, బెల్టులు, షూ, నోట్‌బుక్స్, పెన్నులు ఇతర సామగ్రిని ఎంఈఓ అంబటి అంజయ్య చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కుమార్‌రెడ్డి, కోటగిరి శ్రీను, మేరెడ్డి మధు, హెచ్ఎం శ్రీలత, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎస్.వెంకటరమణ, పాఠశాల హెచ్ఎం గిరిధరాచారి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు వాటర్‌బాటిళ్లు పంపిణీ

నకిరేకల్ : పట్టణంలోని చీమలగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ సెంటినియల్ క్లబ్ ఆధ్వర్యంలో రావిరాల రామనర్సయ్య నర్సమ్మ స్మారకార్థంగా వారి కుమారుడు అశోక్ కవితా దంపతులు శుక్రవారం స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్‌బాటిళ్లను ఎంఈఓ నాగయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో యానాల రజనీకాంత్‌రెడ్డి, కందాల ప్రేమ్‌నాథ్ రెడ్డి, హెచ్ఎం కవిత ఉన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం



మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, పీడీ శేఖర్‌రెడ్డి

నకిరేకల్ : కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు రేషన్‌కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ ఆవరణలో మండలానికి నూతనంగా మంజూరైన 1294 రేషన్‌కార్డు పత్రాలను, 57మందికి కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు గుత్తా మంజుల మాధవరెడ్డి, చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ యాదగిరి, డీటీలు యశ్వంత్, జ్యోతి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయం..

మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలోని స్థానిక సాయికల్యాణ మండపంలో ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లోని 4963 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, వడ్డీ రాయితీ రూ.4.92 కోట్ల చెక్కులను, 718 సంఘాలకు స్త్రీనిధి కింద బ్యాంక్ రుణాల చెక్కులను, ప్రమాదా బీమా చెక్కులను ఆయా సంఘాలకు, లబ్ధిదారులకు ఆయన అందజేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మహిళల సంక్షేమం కోసం కృషిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి, డీఆర్‌డీఏ జిల్లా అధికారి వై.శేఖర్‌రెడ్డి, డీపీఎం మోహన్‌రెడ్డి, మార్కెట్, మున్సిపల్ చైర్‌పర్సన్లు గుత్తా మంజుల, చౌగోని రజిత, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

నకిరేకల్ : ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కాలంవారి కుంట ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు గాజుల సుకన్య, కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్, పోతుల సునీత, చౌగోని రాములమ్మ, పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి, చౌగోని అఖిల లక్ష్మీనారాయణ, నాయకులు లింగాల వెంకన్న, నకిరేకంటి ఏసుపాదం, యాసా కరుణాకర్‌రెడ్డి, బ్రహ్మదేవర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం ప్రారంభం..

మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ సిబ్బంది కోసం ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ రంజిత్‌కుమార్, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



నల్లగొండ టూటౌన్ : మొక్క నాటి నీరుపోస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి, పక్కన బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ప్రజలందరూ పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు నాటి వాటిని కాపాడాలని నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పద్మావతీకాలనీలో మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, వాతావరణం అందించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు నేతి రఘుపతి, ఆంజనేయులు, వీరస్వామి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉరుమడ్లలో వనమహోత్సవం

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం వనమహోత్సవం సందర్భంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నాటిన ప్రతిమొక్కనూ నాటుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, చెరుకు సైదులు, పల్లపు బుద్దుడు, జనపాల శ్రీను, దినేష్, శ్రీను పాల్గొన్నారు.

ఉప్పలగట్టులో వనమహోత్సవం

గట్టుప్పల్ : వన మహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని ఉప్పలగట్టు రోడ్డు వెంట శుక్రవారం అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ నాగభూషణం, ఎఫ్ఆర్ఓ హఫీజ్ ఖాన్, తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ మాధవరెడ్డి, డీఆర్ఓ సుచరిత, పంచాయతీ కార్యదర్శి షఫీ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యోగా, ధ్యానంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది



మెడిటేషన్ తరగతులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

చిట్యాల : యోగా, ప్రాణాయామం, ధ్యానంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని గురుజీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కో ఆర్డినేటర్ పల్లపు బుద్దుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడిటేషన్, సుదర్శన క్రియ శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోకల దేవదాసు, గంజి గోవర్ధన్, ఏళ్ల బయ్యన్న, కోనేటి యాదగిరి, బూరుగు కృష్ణమూర్తి, మెడిశెట్టి ఉమాశంకర్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, పోకల అశోక్, కందాటి కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



కస్తూరిబా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

కట్టంగూర్ : ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. శుక్రవారం మండలంలోని కల్మెర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి తరగతి గదిలో విద్యార్థులతో గుణాత్మక విద్య అమలు, విద్యార్థుల స్థాయిని తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ అంబటి అంజయ్య, ఎస్ఓ నీలాంబరి, హెచ్ఎం సరళాదేవి ఉపాధ్యాయులు ఉన్నారు.

చెస్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

నల్లగొండ టూటౌన్ : ఈ నెల 20న అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచర్లను శుక్రవారం పట్టణంలో డీఈఓ భిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెస్ విద్యార్థుల మేదస్సుకు పదును పెడుతుందని సూచించారు. కార్యక్రమంలో జిల్లా చెస్ సెక్రటరీ కొనసం కరుణాకర్‌రెడ్డి, చీఫ్ ఆర్బిటర్ మేడం విశ్వప్రసాద్, మేకల జాన్‌రెడ్డి, జిల్లా నరసింహులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

నార్కట్‌పల్లి : ప్రతి పౌరుడు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర జూనియర్ కళాశాలలో వినియోగదారులు వారి హక్కులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లీగల్ మెట్రాలజీ శాఖ విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, సోషల్‌వర్క్ విద్యార్థులు రాజ్‌కుమార్, డీకే అశ్విని, రవళిక, కళ్యాణి, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ సోషల్ వర్క్ డిపార్టుమెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చేతుల శుభ్రతపై అవగాహన

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య విద్యలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది హ్యాండ్‌వాష్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటితో హ్యాండ్ వాష్ చేసుకొనే విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేశం, సీహెచ్ఓ నర్సింగరావు, ఏఎస్ఎం సరళ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఉండాలి

గట్టుప్పల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించే విధంగా ఏజెన్సీపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ మాధవరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మండలం పరిధిలోని అంతంపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మండల ఫొటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బయ్యా రవి ఇటీవల ఇంట్లో జారీ పడిగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతడి వైద్య చికిత్సకుగాను అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.17వేలు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దేవనబోయిన సైదులు, కోశాధికారి చొప్పరి లింగస్వామి,సిలివేరు కృష్ణ, చిత్రబోయిన రవి, ఆవుల ఆనంద్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు

కనగల్ : మండలంలోని దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కర్ శుక్రవారం సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనాలు, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి, ఆలయ ఈఓ అంబటి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ గ్లాసులు అందజేత

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న డి.కుసుమ తన భర్త అరవింద్ జ్ఞాపకార్థంగా ఆ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం స్టీల్ గ్లాసులు, బిస్కెట్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జి.మాధవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మజ ఉన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నకిరేకల్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని మినీ స్టేడియంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో కేటీఆర్ క్రికెట్ కప్ పేరుతో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను శుక్రవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో క్రీడాకారుల సంక్షేమం కోసం పెద్దపీట వేశామని గుర్తుచేశారు. త్వరలో కేసీఆర్, కేటీఆర్ పేరుతో నల్లగొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి ప్రో కబడ్డీ పోటీలను నిర్వహించబోతున్నామన్నారు. ఈ క్రికెట్ పోటీలు ఈ నెల 18 నుంచి 24వరకు నిర్వహించనున్నట్లు, ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు కేటీఆర్ పుట్టినరోజున ప్రథమ బహుమతి రూ.లక్ష, ద్వితీయ బహుమతి రూ.50వేల నగదు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ సూదిని నరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి, ఏడుకొండలు, నూక సైదులు, మల్లేష్‌గౌడ్, వెంకటాద్రి, శంకర్, సుందర్, సోమయ్య, శ్రీను పాల్గొన్నారు.

క్రిస్టియన్ల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



దీపక్‌జాన్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

రామగిరి(నల్లగొండ) : క్రిస్టియన్ల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సీఆర్ఐ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పాఠశాలలు, చర్చిలు, శ్మశానవాటికల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఉచితంగా సివిల్స్ కోచింగ్, విదేశి చదువులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నట్టు తెలిపారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్స్ చేపడతామన్నారు. అనంతరం బిషప్ థమస్ కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ అల్లారెడ్డి, ఫాదర్ బాల, బ్రదర్ ఇన్నా, పాస్టర్ క్రిష్టోఫర్, మోసెస్, పసల శౌరయ్య, ఫాదర్ వీజన్, బాలస్వామి, ధన్‌రాజ్‌రెడ్డి, జోసెఫ్, మరియమ్మ, ఆరోగ్యం, చార్లెస్ పాల్గొన్నారు.

పాస్టర్ల సన్మానం..

నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్టు చర్చిని క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పాస్టర్స్ సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్.క్రిష్టోఫర్, రెవరెండ్ డాక్టర్ బి.ప్రవీణ్‌కుమార్, పశల శౌరయ్య, డాక్టర్ మోజెస్, పాస్టర్ సమర్పణ్‌కుమార్, ప్రదీప్‌కుమార్, ఎస్.ఆనంద్‌ప్రసాద్, టి.ఎలీషా, పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు తావివ్వొద్దు



ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

నకిరేకల్ : ఉపాధిహామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు, అక్రమాలకు తావివ్వొద్దని ఉపాధిహామీ జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్‌కుమార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గత ఏప్రిల్ 2024 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు జరిగిన ఉపాధి పనులపై 15వ విడత సోషల్ ఆడిట్ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఏపీఓ రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, అంబుడ్స్‌మెన్ గౌరి, జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్, క్వాలిటీ కంట్రోల్ అధికారి ఫసియుద్దీన్, ఎస్‌టీఎం వేణు, పంచాయతీరాజ్ ఏఈ సంపత్‌కుమార్, టీసీ స్వాతి, టీఏలు సూరయ్య, రాధాకిషన్, యాదగిరి పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం కమిటీ ఎన్నిక

కనగల్ : మండలంలోని దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఈ నెల 27న నిర్వహించనున్న శ్రావణమాసం తొలి బోనాల జాతరకు తెలంగాణ కుమ్మరి సంఘం తరపున నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా ఏడుకొండల సత్యవతి, కో కన్వీనర్‌గా రాధారపు భిక్షపతి, గంగాధర వెంకటేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆలయం వద్ద నిర్వహించే శ్రావణమాసం బోనాల జాతరకు కుమ్మరి సంఘం తరపున పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నల్లగొండ టూటౌన్ : హైదరాబాద్‌లో జగదీష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



నల్లగొండ టూటౌన్ : జగదీష్‌రెడ్డి జన్మదిన కేక్ కట్ చేస్తున్న రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నేతృత్వంలో సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చీర పంకజ్‌యాదవ్, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, అయితగాని యాదయ్య, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య, రవీందర్‌రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని కలిసిన నాయకులు

నల్లగొండ టూటౌన్ : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ ఉన్నారు.

చండూరు : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాటి సతీష్, ఉపాధ్యక్షుడు మాదగోని వెంకటేశం, బొడ్డు సతీష్ పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మెయిన్ సెంటర్‌లో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు నూక సైదులు, ఊట్కూరి ఏడుకొండలు, గుండాల మల్లేష్‌గౌడ్, చెరుకు వెంకటాద్రి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు వేర్వేరుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, పెద్ది బాలనర్సింహ, వడ్డె సైదిరెడ్డి, పనస సైదులు ఉన్నారు.

చిట్యాల : పట్టణంలో రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్ కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు కోనేటి ఎల్లయ్య, జిట్ట శేఖర్, ఆవుల ఆనంద్, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మల్గ బాలకృష్ణ, పుల్లెంల ముత్తయ్య , పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడులకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు గొరిగే సత్తయ్య, కర్నాటి అబ్బయ్య, పున్న కిషోర్, ముత్తిరెడ్డి, ఆనంద్ ఉన్నారు.



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ప్రసన్నరాజ్, నరేందర్‌రెడ్డి

మునుగోడు : మండల కేంద్రంలో సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మందుల సత్యం, పగిళ్ల సతీష్‌కుమార్, పూల వెంకన్న, అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

తిప్పర్తి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తండు నర్సింహగౌడ్, బైరగోని శ్రీనివాస్, బాలయ్య, జానిపాష ఉన్నారు.

మర్రిగూడ : మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, దంటు జగదీశ్వర్, రామిడి వెంకటరమణరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

నాంపల్లి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేతేపల్లి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బడుగుల శ్రీనివాస్‌యాదవ్, నాయకులు టి.వెంకట్‌గౌడ్, ఎం.విజయరాణి, ఆర్.సైదులు యూసుఫ్, ఎ.సోమయ్య, బ్రహ్మాచారి, నాగరాజు, సతీష్, అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకు సంబరాలు



రామగిరి(నల్లగొండ) : గోరింటాకు నూరుతున్న మహిళలు



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న మహిళలు

రామగిరి(నల్లగొండ) : ఆషాఢమాసం సందర్భంగా పట్టణంలోని దేవరకొండ రోడ్డు కనకదుర్గకాలనీలో గల కమ్యూనిటీ హాల్‌లో సుంకరబోయిన శ్రీదేవి రామలింగం ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ కాలనీల మహిళలు గోరింటాకు సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు గోరింటాకు పెట్టుకొని ఆట పాటలతో గడిపారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు.

నకిరేకల్ : పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల శివాంజనేయ ఆలయ మహిళా భక్తమండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాఢ మాస గోరింటాకు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మహిళా మండలి ప్రతినిధులు పందాల వసంత, భూపతి యశోధ, బోనగిరి శోభ, బోనగిరి కళ్యాణి, స్వరూప, గున్నాల చంద్రకళ, ఉర్మిళ, సుమలత, భవానీ, పద్మ, సునంద పాల్గొన్నారు.